# అభివృద్ధి కొనసాగాలంటే మరో ఛాన్స్ ఇవ్వండి

- నాయకులను కొనగలవేమో.. అభిమానాన్ని కొనలేవు
- ఐటీ మంత్రిగా ఉండి ఐటీ హబ్ తేలేకపోయావు
- కోమటిరెడ్డి నల్లగొండకు చేసిందేమీ లేదు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండ రూరల్: చిన్న సూరారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ రూరల్, నవంబర్ 7: 'ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ మంత్రిగా ఉండి కూడా జిల్లాకు ఐటీ హబ్‌ను తేలేక పోయావ్ గానీ, కమీషన్లను మాత్రం ఇంట్లోకి వరదలా తెచ్చుకున్నావు' అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని చిన్న సూరారం, పెద్ద సూరారం, చందనపల్లి, ఖాజీ రామారం, రెడ్డి కాలనీ, దండంపల్లి, జీ.చెన్నారం, తొరగల్, మేళ్లదుప్పలపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ ప్రజలు తరిమికొడితే కోమటిరెడ్డి భువనగిరికి పారిపోయి అక్కడ కమీషన్ల దండుకున్నాడని, అలా వచ్చిన దొంగ డబ్బులతోనే ఇక్కడి నాయకులను కొనగలడే గానీ ప్రజలకు తన మీద ఉన్న అభిమానాన్ని కొనలేడని



చిన్న సూరారంలో బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

పేర్కొన్నారు. నల్లగొండలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు మరో అవకాశం ఇవ్వాలని కోరారు.

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నాగరత్నం రాజు, సీనియర్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, బకరం వెంకన్న, రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కొప్పుల విమలమ్మ, మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షం, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మన్నె కృష్ణార్జున్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజుపేట మల్లేశ్, సర్పంచులు నారబోయిన నర్సింహ, కోట్ల రమాదేవి, సురిగి మణెమ్మ, ఎలుక శ్రీనివాస్‌రెడ్డి, చింత పుష్ప, మదర్ డెయిరీ డైరెక్టర్ జలేందర్‌రెడ్డి, డాక్టర్ చెరుకు సుహాస్, తవిట కృష్ణ, జంగయ్య, రవీందర్‌రెడ్డి, శంకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ప్రజలు పూలతో కోలాట ప్రదర్శనతో ఘన స్వాగతం పలికారు. మహిళలు భూపాల్‌రెడ్డికి తిలకం దిద్ది స్వాగతించారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

తిప్పర్తి : మండలంలోని గంగన్నపాలెం గ్రామానికి చెందిన మర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి మదన్ తో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి దాదాపుగా రూ.80 లక్షలు నిధులు మంజూరు చేశానని, కానీ సర్పంచ్ మోసం చేసినప్పటికీ గంగన్నపాలెం ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొంతం ఇంద్రసేనారెడ్డి, నాయకులు జీడిపల్లి వెంకట్‌రెడ్డి, లొడంగి గోవర్ధన్, వి.నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, సూర్యప్రకాశ్‌రెడ్డి, మర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాలుగో రోజు 22 నామినేషన్లు

- జిల్లాలో ఇప్పటి వరకు 63 దాఖలు

నీలగిరి, నవంబర్ 7: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఇప్పటి వరకు మొత్తం 63 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ కాగా తొలి రోజు 11, రెండో రోజు 20, మూడో రోజు 11, నాలుగో రోజు మంగళవారం 21 నామినేషన్లు దాఖలయ్యాయి. నా లుగో రోజు దేవరకొండలో నామినేషన్లు దాఖలు కాలేదు. నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు మరో నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇక నకిరేకల్ నుండి బీఎస్పీ నుంచి రాణి ప్రియదర్శిని, కాంగ్రెస్ నుంచి దైద రవీందర్ సెట్, మేడి నరేశ్(సోషల్ జస్టిస్ పార్టీ), చెర్కుపల్లి రామలింగయ్య (జనసేన) ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మిర్యాలగూడ నుంచి డీఎస్పీ నుంచి తరియాదయ్య, కుకుడాల మనోజ్‌కుమార్(విద్యార్థుల రాజకీయపార్టీ), నలుగురు స్వతంత్రులు, మునుగోడు నుంచి ఇద్దరు, నాగార్జునసాగర్ నుంచి ముగ్గురు నామినేషన్లు వేశారు.

### తుల శ్రీనివాస్‌కు తిరునగిరి పురస్కారం

రామగిరి, నవంబర్ 7: ప్రముఖ కవి, రచయిత తుల శ్రీనివాస్‌కు తిరునగరి పురస్కారం– 2023 లభించింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు పురస్కారం అందజేశారు. రూ. 5వేల నగదు అందజేశారు.

### నల్లగొండకు శని కోమటిరెడ్డి : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నీలగిరి : కరోనా వచ్చి ప్రజలంతా బిక్కుబిక్కుమంటున్న సమయంలో ఎక్కడ దాక్కున్నావు, 20 ఏండ్లు నల్లగొండకు శనిలా దాపురించావని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. నల్లగొండ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కోమటిరెడ్డి నామినేషన్‌కు నియోజకవర్గంలో ప్రజలు రాకపోవడంతో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి జనాలను తీసుకవచ్చి షో చేశాడని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ ప్రజలు తరిమికొడితే భువనగిరి పారిపోయినవ్..ప్రజల హృదయాల్లో స్థానం లేని నీవు ఇక్కడి నాయకులను సంతలో పశువులను కొన్నట్లు కొనేందుకు నల్లగొండకు వచ్చినవ్.. నల్లగొండను పాలిస్తా అని అనడానికి సిగ్గుండాలని విమర్శించారు.

## పార్టీ మారిన వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు

- మర్రిగూడ ఎంపీపీ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ జగదీశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్

మర్రిగూడ,నవంబర్ 7 : బీఆర్ఎస్ పార్టీలో పదవులను అనుభవించి పార్టీ మారిన వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారని మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి, బీఆర్ఎస్ పార్టీకి గానీ వ్యతిరేకంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని ఒడిదుడుకులు సహజమే అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు శ్రీరామరక్ష అన్నారు. మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ అధ్యక్షతన సమావేశంలో సర్పంచులు నల్ల యాదయ్య, కల్లు స్వాతీనవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు కాకులవరం లక్ష్మారెడ్డి, నాయకులు మారగోని రామన్న, ఎడ్ల శ్రీరాములు, మునగాల అంతిరెడ్డి, ఏర్పుల అంజయ్య, మెరుగు మురళి, కొంపెల్లి నాగరాజు, మామిడి కృష్ణ,ఎడ్ల నర్సింహ, చాంద్‌పాషా,ఎడ్ల రవి, పోలె రమేశ్, బీరప్ప పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను గడప గడపకూ వివరించాలి

- జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి



చిట్యాలలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

చిట్యాల, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకూ తిరిగి ప్రజలకు వివరించాలని జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి సూచించారు. చిట్యాలలో మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిలర్లు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి చేసిన అభివృద్ధిని వివరించడం ద్వారా మరోసారి ఆయన గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం, నకిరేకల్‌లో చిరుమర్తి మరోసారి గెలవటం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, బెల్లి సత్తయ్య, జిట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, పందిరి రమేశ్, పాటి మాధవరెడ్డి, జమాండ్ల శ్రీని వాసరెడ్డి, జమీరుద్దీన్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో కొత్త సురేశ్, నాగరాజు, శివ, శంకర్, గణేశ్, బాలు, పరమేశ, అశోక్, శంకర్, జానీ, అనిల్ ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, యానాల శ్రీనివాస్ రెడ్డి, అనిత, మల్లికార్జున్, వెంకన్న, మల్లేశ్, లింగస్వామి, రమేశ్, లింగస్వామి, విష్ణు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- కలెక్టర్ ఆర్ వీ కర్ణన్



శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నీలగిరి, నవంబర్ 7 : ఎన్నికల అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆర్ వీ కర్ణన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారుల, సహాయ పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి గంట ముందు రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. అనంత రం మాక్ పోల్ సర్టిఫికెట్‌ను అధికారులు సర్టిపై చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో అబ్సెంట్, డెత్ ఓటర్ల మార్క్ జాబితాపై జాగ్రత్త వహించాలన్నారు. ఈవీఎం మిషన్, వీవీ ప్యాట్, బ్యాలెట్ యూనిట్‌లలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోడీఈఓ భిక్షపతి, అధికారులు, పాల్గొన్నారు.

### కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల 100 నిమిషాల్లో పరిష్కారం

సీ విజిల్ యాప్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతాయుత పౌరుడి చేతి లో బ్రహ్మాస్త్రం సీ విజిల్ యాప్ అని, ఇందులో ఓటర్లను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, నగదు, వస్తువులు, మద్యం ద్రవ్యాలు పంపిణీ చేయడం తదితర ఫిర్యాదులను చేయవచ్చని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు సీ విజిల్ యాప్ ద్వారా 306 ఫిర్యాదులు రాగా 100 నిమిషాల వ్యవధిలో పరిష్కరించినట్లు తెలిపారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు : ఎస్పీ అపూర్వరావు

నీలగిరి, నవంబర్ 7: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ కె.అపూర్వరావు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన రౌడీ షీటర్ ఇంజమూరి కొండల్‌ను తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినప్పటికీ మరుసటి రోజు ఆయన సాయి అనే యువకుడిని కొట్టడంతో యువకుడు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై వన్‌టౌన్ సీఐ రాఘవేందర్ విచారణ చేసి కేసు నమోదు చేసి తాసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టగా రూ.లక్ష జరిమానా విధించారని లేని పక్షంలో ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

## కూసుకుంట్లకు మరోసారి పట్టం కట్టండి : ఎంపీటీసీ విజయలక్ష్మి

మునుగోడు, నవంబర్ 7 : కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ఊకొండి ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మిసైదులుగౌడ్ అన్నారు. ఆగ్రామంలో మంగళవార స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేడి చంద్రస్వామి, బొడ్డుపల్లి లింగయ్య, సిద్ధగోని రవి, గంధం లింగస్వామి, బోయపల్లి రవి, బోయపల్లి దశరథ, నిమ్మల నాగరాజు, పోలగోని నరేందర్, నకిరేకంటి వెంకన్న, గురుజాల శ్రవణ్, నకిరేకంటి సాయి,సిద్ధగోని నరేశ్,బత్తుల సైదులు,చందపాక రామకృష్ణ,పోలగోని సందీప్,దొడ్డి రామకృష్ణ, చందపాక శ్రీను, మేడిరాములు, ముత్యాలు, దొడ్డి నాగరాజు పాల్గొన్నారు.